# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
15 ఆగస్టు 2026


## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 14 (నినాదం ): గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుప్రారంభించనున్న దృష్ట్యా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మంత్రి 2 బి హెచ్ కె ఇండ్లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.
కాగా గొల్లగూడ 2 బిహెచ్ కె సముదాయంలో 552 ఇండ్లు పూర్తికాగా మంత్రి వాటిని ప్రారంభించి అక్కడే లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీ అందించనున్నట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు ,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తో పాటు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్న గృహాలు, కాలనీ మొత్తానికి సంబంధించి ప్రారంభోత్సవ శిలాఫలకం ఏర్పాటు చేయాలని, కాలనీ మొత్తం శుభ్రంగా ఉంచాలని, కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం టెంట్లు, తాగునీరు, తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే లబ్ధిదారులకు ఇంటి ప్రొసీడింగ్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పీడీ లోకి లాల్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి,తహసీల్దార్ పరుశురాం,మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్,మాజీ జెడ్ పి టి సి గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత భారత్ మనందరి బాధ్యత




**బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నశముక్త్**

నిజామాబాద్ ప్రతినిధి ,ఆగష్టు 14 (నినాదం) : మాదక ద్రవ్యాల రహిత భారత్ మనందరి బాధ్యత అని, అది మన భవిష్యత్తు అని ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ నాందేవ్ వాడ కేంద్ర నిర్వాహకురాలు సునీత బహెన్ జీ అన్నారు. దేశ వ్యాప్తంగా బ్రహ్మకుమారీస్ నిర్వహిస్తున్న మహా కార్యక్రమం వికసిత భారతదేశం కొరకు ఒక ముందడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని పలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలో నశాముక్త్ భారత్ అభియాన్ మిషన్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత బహెన్ జీ మాట్లాడుతూ నశముక్తు కార్యక్రమం ఈ నెలా ఆగష్టు 2న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆగష్టు 6 నుంచి 20వరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులతో మాదక ద్రవ్యాలు అల్కాహల్, గుట్కా, తంబాకు, సెల్ఫోన్లకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించటం జరుగుతుందన్నారు. ఇవి శారీరకంగా కాకుండా మానసికంగా ఒత్తిడిలకు గురి కాకుండా వివిధ ఆలోచనలకు రాకుండా ఎలా ఉండాలి, అవగహన సదస్సు నిర్వహిస్తూ ప్రతిజ్ఞ చేయించటం జరుగుతుందన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్తును మాదక ద్రవ్యాలు నాశనం చేస్తున్నాయని అన్నారు. వీటికి దేశంలోని 25 శాతం మంది యువత బానిసలు అవుతుండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. అందుకే మాదకద్రవ్య రహిత భారత్ ప్రచారంలో భాగంగా సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, హోం వ్యవహారాల మంత్రిత్వ కేంద్ర శాఖలలో కలిసి బ్రహ్మకుమారీస్ అధ్యాత్మిక సంస్థ ఒక ఒప్పందం కుదుర్చుకుని యువతలో, ప్రజల్లో దీనిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి బహెన్ జీ. శ్రీనివాస్ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**నేడు ఉదయం 9:30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్న వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి. దామోదర రాజనర్సింహ**



సంగారెడ్డిబ్యూరో, ఆగస్టు 14 ( నినాదం ):- జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సి. దామోదర రాజనర్సింహ గారు ముఖ్య అతిథిగా హాజరై, రేపు ఉదయం 9:30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్‌ను అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరేడ్‌లో సిబ్బంది క్రమశిక్షణ, సమన్వయం, పరేడ్ కు అందాన్ని తీసుకువస్తాయని అదనపు ఎస్పీ అన్నారు.
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరేడ్ గ్రౌండ్స్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో జాగిలాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ., పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణి



వలిగొండ, ఆగస్టు 14 (నినాదం): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు "పాఠశాల అభివృద్ధిలో సమాజ సేవకులు అనే కార్యక్రమంలో" భాగంగా పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పోలీస్ విభాగంలో సిఐ గా విధులు నిర్వహిస్తున్న బత్తిని వెంకటేష్, పశు వైద్యాధికారులుగా విధులు నిర్వహిస్తున్న సిద్దగోని వెంకటరమణ రేఖ దంపతుల సౌజన్యంతో విద్యార్థులకు ఏక రూప దుస్తులు శుక్రవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్, బత్తిని బాల్ శేట్టి, ఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత, మణిమాల, ప్రశాంతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్



వలిగొండ, ఆగస్టు 14 (నినాదం): మండల కేంద్రంలో స్థానిక పోలీసులు వాహనాల తనిఖీలో భాగంగా మెయిన్ రోడ్డుపై ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీ నిర్వహించగా సరైన పత్రాలు లేని, హెల్మెట్ ధరించని, నెంబర్ ప్లేట్ లేని 10 ద్విచక్ర వాహనాలను పట్టుకొని సీజ్ చేసారు. ఈ సందర్భముగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు సమయపాలన పాటించాల్సిందే

**పాటించని వారు ఈ నియోజకవర్గంలో పనిచేయవలసిన అవసరం లేదని హెచ్చరించిన ఎమ్మెల్యే**

**మునుగోడు మండల పరిషత్ కార్యాలయ అభివృద్ధి సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు, ఆగస్టు 14 (నినాదం): మునుగోడు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అభివృద్ధి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామాలు అభివృద్ధి జరగాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అది సాధ్యమవుతుందని, ఆయన అన్నారు. గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడీ భవనం, పాఠశాల భవనం, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్ర భవనాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగానే నిర్మాణం చేపట్టాలని తెలిపారు. నూతన సర్పంచులు ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా మునుగోడు లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అభివృద్ధి సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి పాల్గొనడం జరిగిందని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి రిపోర్టు ను అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన జరగాలంటే ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు, ఇందిరమ్మ గృహాలు పెన్షన్లు, వ్యవసాయం, రోడ్లు, రెవెన్యూ, తదితరు అంశాలపై చర్చించారు.90 శాతం అనారోగ్యానికి కారణం మనం త్రాగే నీరని గ్రామాలలో త్రాగునీరు కోసం, బోరు నీరు కోసం విడివిడిగా వాటర్ ట్యాంకులు మైంటైన్ చేస్తున్నారా లేదా అని అధికారులు అడిగి తెలుసుకున్నారు... కచ్చితంగా వేరువేరు ట్యాంకులను మైంటైన్ చేయాల్సిందేనని అధికారులను ఆదేశించారు. రెండున్నర సంవత్సరాలు ప్రయత్నిస్తే అభివృద్ధి పనులు సర్పంచులు అభివృద్ధి పనులకు సహకరించాలి. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 400 రోడ్లు వస్తున్నాయని, ఇప్పటికే చాలా రోడ్ల అభివృద్ధి జరుగుతుందని, అభివృద్ధికి పార్టీలకతీతంగా సర్పంచులు సహకరించాలన్నారు. గ్రామాలలో చిన్నతనంలోనే వితంతువులు అవుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతుందని దీనికి ప్రధాన కారణం తాగుడే అన్నారు.. బెల్ట్ షాపుల నిర్మూలన తో మునుగోడులో కొంత తగ్గిందని, అక్కడక్కడ చాటుమాటుగా అమ్ముతున్న వాళ్లను కూడా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా ఎక్కువగా ఉన్న గ్రామపంచాయతీలు జనాభా మధ్యస్థంగా ఉన్న గ్రామపంచాయతీలు జనాభా తక్కువగా ఉన్న గ్రామపంచాయతీలకు భవనాల నిర్మాణాలలో వ్యత్యాసం ఉంటుందని జనాబాకు తగ్గట్టుగా నిధుల కేటాయింపు జరపాల్సి ఉందన్నారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ముందుగా గ్రామపంచాయతీ సెక్రటరీలు బాగా పనిచేయాలని, సెక్రటరీలు సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందేనని, సమయపాలన పాటించని వారు ఈ నియోజకవర్గంలో పని చేయాల్సిన అవసరం లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చందూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మండల ప్రత్యేక అధికారి డిపిఓ తరుణ్ చక్రవర్తి, ఎమ్మార్వో నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల మండలాధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




## మరిపెడ మండల ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజా సమస్యలపై సమగ్ర సమీక్ష.. ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్**

డోర్నకల్ /మరిపెడ(నినాదం): మరిపెడ మండల కేంద్రంలో శుక్రవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.సమావేశంలో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజా సమస్యలు,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.తాగునీరు,రహదారులు,పారిశుద్ధ్యం,విద్యుత్,ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రజా ప్రతినిధులతో క్షుణ్ణంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి.ప్రజల నుంచి వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అనంతరం మండలంలోని పలు అభివృద్ధి పనుల పురోగతి,ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై అధికారులతో చర్చించి,పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.మరిపెడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అధికారులు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణవేణి, ఏవో వీరా సింగ్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవి,ఎంఈఓ అనితా దేవి,ప్రజా ప్రతినిధులు, సర్పంచులు అన్ని శాఖల అధికారులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.



## పబ్లిసిటీ కోసమే ఎమ్మెల్యే తాపత్రయం

**అభివృద్ధిని పక్కనపెట్టి అనవసరపు ఆరోపణలు**

**ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదు**

**కాంగ్రెస్ నేత వాసాల రామస్వామి..**

జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం) హుజూరాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు ప్రభుత్వాన్ని, మంత్రులను ఒప్పించి పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకొస్తున్నారని జమ్మికుంట మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి అన్నారు. ప్రజలకు అవసరమైన పథకాలు, సౌకర్యాల కోసం కృషి చేయాల్సిన సమయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అల్లర్లు, గొడవలను ప్రోత్సహించడం సరికాదని మండిపడ్డారు.కౌశిక్‌రెడ్డి వల్ల హుజూరాబాద్ ప్రజలు ఏం నేర్చుకోవాలని ఆయన ప్రశ్నించారు. పోలీస్‌స్టేషన్‌లో ఆందోళనలు చేయడం, అధికారులను దూషించడం, రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం, మంత్రులు, ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం నేర్చుకావాలా, ఇది అభివృద్ధికి మార్గం కాదన్నారు. ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, రోడ్లు, ఇళ్లు, సంక్షేమ పథకాలపై ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. “టీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. కౌశిక్‌రెడ్డి రాజకీయ విధానాల వల్ల ప్రజలకు ఏం ప్రయోజనం కలుగుతోందో ఆలోచించాలి. ఆయనకు బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మీపైనా ఉంది” అని వాసాల రామస్వామి వ్యాఖ్యానించారు. గత ఉపఎన్నికల రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ.. ఈటల రాజేందర్, కేసీఆర్ మధ్య రాజకీయ విభేదాల నేపథ్యంలో మూడో వ్యక్తిగా కౌశిక్‌రెడ్డిని హుజూరాబాద్ ప్రజలపై రుద్దారని విమర్శించారు. ఈటల రాజేందర్ హైదరాబాద్‌కు వెళ్లిపోయారని, ఇప్పుడు కౌశిక్‌రెడ్డిని కూడా హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని కేసీఆర్, కేటీఆర్, వినోద్ కుమార్‌లను కోరారు. “కౌశిక్‌రెడ్డి చేస్తున్న రాజకీయ గొడవలను హుజూరాబాద్ ప్రజలు ఇక భరించే పరిస్థితిలో లేరు. హుజూరాబాద్‌ను అభివృద్ధి బాటలో నడిపించే నాయకత్వం కావాలి. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రణవ్ బాబుకు అండగా నిలిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది” అని వాసాల రామస్వామి అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం, వ్యక్తిగత రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కౌశిక్‌రెడ్డికి ఆయన హితవు పలికారు.




## సీఎం సభ విజయవంతం చేద్దాం

**పటాన్చెరు ముఖ్య కార్యకర్తలకు కాట శ్రీనివాస్ గౌడ్ పిలుపు**

పటాన్చెరు, ఆగస్టు 14 (నినాదం) పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంగారెడ్డిలో రేపు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు పాల్గొనే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్య కార్యకర్తలతో చర్చించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ ప్రజలను పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి తరలించేలా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు శ్రీకారం చుట్టిందని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యుత్ షాక్‌తో తండ్రి, కుమారుడు మృతి

**మృతుడి భార్య కట్టెకొల్ల రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

**కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్**




మల్హర్ ఆగస్ట్ 14 (నినాదం): కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన తండ్రి, కుమారుడు వ్యవసాయ పనులకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషాద ఘటన కొండంపేట గ్రామ శివారులో చోటుచేసుకుంది.గంగారం గ్రామానికి చెందిన కట్టెకొల్ల బాపు (40), ఆయన కుమారుడు కట్టెకొల్ల మనోజ్ (23) వ్యవసాయ పనుల నిమిత్తం గురువారం ఉదయం 8 గంటలకు కొండంపేట గ్రామ శివారులోని తమ వ్యవసాయ భూమికి వెళ్లారు. వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చే సమయంలో సుమారు సాయంత్రం 4:30 గంటలకు వ్యవసాయ బోరు విద్యుత్ మోటారుకు బిగించిన వంక పైపును తిప్పే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యారు.విద్యుత్ షాక్ తీవ్రతకు తండ్రి, కుమారుడు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనను ఎవరూ గమనించకపోవడంతో వారు రాత్రి బంధువుల ఇంటి వద్దే నిద్రిస్తున్నారని కుటుంబ సభ్యులు భావించారు. మరుసటి రోజు ఉదయం 6 గంటలకు కుటుంబ సభ్యులు వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పరిశీలించగా ఇద్దరూ మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు.మృతుడి భార్య కట్టెకొల్ల రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, తెలంగాణ

15 ఆగస్టు 2026


## తొండుపల్లిలో నకిలీ డ్రై ఫ్రూట్స్ కలకలం

'ఆజ్వన్' దుకాణంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**రాజేంద్రనగర్ ఆగస్టు 14 (నినాదం):** జిహెచ్ఎంసి శంషాబాద్ పరిధిలోని తొండుపల్లిలో ఉన్న ప్రముఖ 'ఆజ్వన్ డ్రై ఫ్రూట్స్' దుకాణంలో నకిలీ ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదుతో శుక్రవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు.స్థానిక వినియోగదారుడు రామ నాయక్ గత ఆరు నెలలుగా ఇదే దుకాణంలో వివిధ రకాల డ్రైఫ్రూట్స్, నట్స్ కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల ఆయన కొనుగోలు చేసిన కిస్మిస్‌లను నీళ్లలో వేయగానే రంగు (కలర్) తేలడంతో నాణ్యతపై తీవ్ర అనుమానం వ్యక్తమైంది.ఈ విషయమై దుకాణ యజమానిని ప్రశ్నించేందుకు వెళ్లగా, షాప్ మేనేజర్ సరైన సమాధానం ఇవ్వకపోగా.. ఎదురుదాడికి దిగి "పోలీసులకు ఫిర్యాదు చేస్తాం" అని బెదిరింపులకు పాల్పడినట్లు బాధితుడు రామ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు:**
బాధితుడు వెంటనే శంషాబాద్ ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ దేవా నిధికి సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు దుకాణంపై దాడులు చేసి, నిల్వ ఉన్న స్టాక్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, నట్స్, ఇతర ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించారు. గడువు ముగిసిన ప్యాకింగ్ లైసెన్స్ వివరాలను కూడా అధికారులు నిశితంగా పరిశీలించారు.

**ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ దేవా నిధి కామెంట్స్:**
"సేకరించిన శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపిస్తున్నాం. ల్యాబ్ నివేదిక వచ్చిన తర్వాత నిబంధనల ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతూ నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తే సహించేది లేదు. అలాగే వినియోగదారులు కూడా కొనుగోలు చేసేటప్పుడు ఉత్పత్తి తేదీ నాణ్యతను సరి చూసుకోవాలి." ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## గణేష్ నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్, ఆగస్టు 14 (నినాదం):** పాతనగరంలోని చాంద్రాయణగుట్ట, బహదూర్ పురా నియోజకవర్గాలలో సెప్టెంబర్ 14 న ప్రారంభమయ్యే వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బుద్వేల్ లో గల రాజేంద్రనగర్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 14 నుంచి 11 రోజులపాటు నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. రోడ్లు,వీధి దీపాలు, పారిశుద్ధ్యం లాంటి పనులు సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫలక్నామా ఫ్లైఓవర్ వరకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ఆర్చీలను తొలగించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరడం జరిగిందని, వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి ప్రతి వీధిలో వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ నరేందర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ లో పాపయ్య, సరిత, సురేందర్ లతో పాటు పాత నగర బిజెపి నాయకులు కౌడి మహేందర్, జె నవీన్ యాదవ్, నందకిషోర్, ప్రభాకర్ రావు, ప్రవీణ్ యాదవ్, శ్రీనివాస్, పొన్న శ్రీనివాస్, అడిగే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య చదువుకోసం-పసిబడ్డతో భర్త



**కొడంగల్, ఆగష్టు 14(నినాదం):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు కొడంగల్ ఉచిత కానిస్టేబుల్ కోచింగ్ ఏర్పాటు చేశారు. దీంతో నియోజకవర్గానికి చెందిన పల్లవి ఉచిత కానిస్టేబుల్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని భావించి కొడంగల్ లోని కోచింగ్ సెంటర్లో తరగతులు వింటుంది. పల్లవి తన పసిబిడ్డ ను చూసుకోమని భర్త నరేందర్ గౌడ్ కి అప్పగించడం తో భార్య చదువు కోసం, లక్ష్యం కోసం భారమనుకోకుండా, భార్య తరగతులు విన్నంత వరకు ఆవరణలో పసిబడ్డతో తో కూర్చుని ఉండడం పలువురిని ఆశ్చర్యపరిచింది.

## నేడే మచ్చ బొల్లారం ఉజ్వల భూ లక్ష్మమ్మ దేవాలయశీ బోనాలు



**అల్వాల్, ఆగష్టు 14 (నినాదం):** మచ్చ బొల్లారం లోని ఎంజీ నగర్, శ్రీశ్రీ ఉజ్వల భూ లక్ష్మమ్మ దేవాలయం లో బోనాల పండుగ కుఅన్ని రకాల ఏర్పాట్లు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం జాతర ఉంటుందని మచ్చ బొల్లారంలోని ప్రజలందరూ సకాలంలో వచ్చి అమ్మవారి పూజలు అందుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రమేష్, బాబు, మధు, నాగేష్ ,అనిల్, పాల్గొన్నారు

# దోమకాటు వ్యాధుల... పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

### దోమల నివారణకై... అవగాహనే ముఖ్యం

కీసర సర్కిల్ డిసి రామలింగం



**జవహర్ నగర్, ఆగస్టు 14 (నినాదం):** దోమకాటు వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని దోమల నివారణకై అవగాహనే ముఖ్యమని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. రామలింగం పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ ఇందిరమ్మ కాలనీ దమ్మాయిగూడ, జవహర్ నగర్, యాప్రాల్ చంద్రపురి కాలనీలో దోమల నివారణకై ఎంటమాలజీ విభాగం వారి ఆధ్వర్యంలో శుక్రవారం (ఫ్రైడే డ్రైడే) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం హాజరై మాట్లాడుతూ వ్యాధుల పట్ల చికిత్స కంటే నివారనే ముఖ్యమని దోమల నివారణకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇంటి ఆవరణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మన ప్రాంతంలో ఉన్న దోమలను అరికట్టవచ్చునని ఇంటి ఆవరణ పరిశుభ్రతే దోమల నివారణకు సరైన మార్గం అన్నారు. దోమల వల్ల మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని మొదట మన ఇల్లు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే దోమలను నివారించవచ్చునని తెలిపారు. దోమల నివారణకు పరిసర ప్రాంతాలను సాధ్యమైనంతవరకు పరిశుభ్రంగా ఉంచుతూ మురుగునీటి నిల్వలు ఉండకుండా ప్రత్యేక రసాయనాలతో పిచికారి చేసి దోమలను నివారించవచ్చునని తెలిపారు. దోమల నివారణకు దోమతెరలు వంటి ఉత్తమ సాధనాలు ఉపయోగించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని చికిత్స కంటే నివారణే ఉత్తమ మార్గమని తెలిపారు. దోమ కుట్టకుండా దోమ పుట్టకుండా ప్రత్యేక పద్ధతులతో దోమలను నివారించవచ్చును తెలిపారు. అనంతరం దమ్మాయిగూడ డివిజన్ ఇందిరమ్మ కాలనీ జవహర్ నగర్ యాప్రాల్ చంద్రపురి కాలనీ డివిజన్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈ భాస్కర్, తిరుపతి రాజ్, అనిల్, వార్డు ఎంటమాలజి సూపర్వైజర్లు శ్రీనివాస్, స్వామి, కాలనీ సభ్యులు ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అర్హులు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





బిఆర్ఎస్ పార్టీ నేతలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం):** అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుడికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకము ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించారని బి ఆర్ ఎస్ పార్టీ నేతలు తెలిపారు. మంజూరు ఎల్ వో సి పత్రాలను లబ్ధిదారులకు శుక్రవారం చింతల్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షణకై నిరంతరం పనిచేసే నాయకులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అని, అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయానికి పథకము సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుభాష్ నగర్ డివిజన్ సూరారం సుందర్ నగర్ కు చెందిన టీ.కవిత భర్త టీ. శివ శంకర్ కు దరఖాస్తుదారురాలికి రూ.1.75 లక్షలు, (ఒక లక్ష యాభై డెబ్బై ఐదు వేలు, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రసూన నగర్ కాలనీకి చెందిన లబ్ధిదారుడు బి. వెంకటేష్ తండ్రి రాములు రూ. 1. 10 లక్షలు (ఒక లక్ష పది వేల రూపాయలు,సీఎంసీ దుండిగల్ సర్కిల్ చర్చ్ గాగిల్లాపూర్ కు చెందిన గాలి జీవన శిల్ప తండ్రి గాలి రాజారెడ్డి కు చెందిన లబ్ధిదారురాలు రూ. 1.35 లక్షలు (ఒక లక్ష ముప్పై ఐదు వేల చొప్పున మంజూరైన ఎల్ఓసి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు కిషోర్ చారి, బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, రమణా రెడ్డి, బొంబాయి శ్రీను, ఆంజనేయులు, మధుకర్ రెడ్డి, డీజే రమేష్, జయం చారి, శివా గౌడ్, దిలీప్, నర్సింహా రెడ్డి, ప్రభాకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ 5లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

సెరనిటి స్కూల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**కీసర, ఆగస్టు 14, (నినాదం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సెరనిటి స్కూల్ నుండి నాగారం చౌరస్తా వరకు విద్యార్థులతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి మేడ్చల్ కంటెస్టెంట్ బిజెపి ఏనుగు సుదర్శన్ రెడ్డి నాగారం డీవిజన్లోని వివిధ పార్టీల నాయకులు సామాజిక కార్యకర్తలు విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతుల్లో మువ్వన్నెల జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో ర్యాలీలో కదం తొక్కారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదగాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.
దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మువ్వన్నెల జెండా మన దేశ గౌరవానికి, స్వాతంత్ర్యానికి, ఐక్యతకు ప్రతీక అని...ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని కోరారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, భారత రాజ్యాంగ విలువలను తెలుసుకుని జాతీయతా భావంతో ముందుకు సాగాలని సూచించారు. దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సైనికులు, రైతులు, శాస్త్రవేత్తలు, యువతతో పాటు ప్రతి భారతీయుడి పాత్ర దేశ ప్రగతిలో కీలకమని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం జాతీయ జెండాను ఎగురవేయడం మాత్రమే కాకుండా.. దేశం పట్ల మనకున్న గౌరవం, బాధ్యత, దేశభక్తిని వ్యక్తం చేసే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేద్దాం

పటాన్‌చెరు నుంచి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలి

కాట శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్, ఆగస్ట్ 14,(నినాదం ):** సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. తన నివాసంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి సభకు ప్రజలను తరలించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ ప్రజలను సభకు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. అర్హులైన పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ద్వారా పేదలకు ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని కాట శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

సర్కారు భూములకు... కంచెలు వేసి కాపాడుతాం

కాప్రా మండల తాసిల్దార్ మతిన్




**జవహర్ నగర్, ఆగస్టు 14 (నినాదం):** అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక నజర్ పెట్టామని సర్కారు భూములకు కంచెలు వేసి కాపాడుతున్నామని కాప్రా మండల తాసిల్దార్ మతిన్ స్పష్టం చేశారు. ఉమ్మడి జవహర్ నగర్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టారనే సమాచారం మేరకు కాప్రా మండల తహసిల్దార్ మతిన్ ఆదేశాలతో శుక్రవారం గిర్దవార్ సత్యనారాయణ సమక్షంలో కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా మతిన్ మాట్లాడుతూ రోడ్లు కబ్జా చేయాలని సూచే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని హెచ్చరించారు. ప్లాట్లు కొని అమాయక ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## హస్నాబాద్ పిఏసిఎస్ ఛైర్మన్ పదవి మైనారిటీలకు కేటాయించాలి

ఎస్ ఎం గౌసన్



**కొడంగల్, ఆగష్టు,14(నినాదం):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవిని మైనారిటీలకు కేటాయించాలని, మైనారిటీ నాయకులు ఎస్ ఎం గౌసన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..సహకార సంఘాల నియామకాలు, నామినేటెడ్ పదవుల కేటాయింపులో సామాజిక సమతుల్యత పాటించాలన్నారు. మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే కాకుండా, వారికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత, ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. సంక్షేమ పథకాలతో పాటు రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించినప్పుడే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## కాముని చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,ఆగస్టు 14 (నినాదం):** పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం శంషాబాద్‌లోని చారిత్రాత్మక కాముని చెరువు'లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలిగించేందుకు నిర్వహించిన ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశుభ్రతా పనులను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ "చెరువుల్లో గుర్రపు డెక్క పెరగడం వల్ల నీరు కలుషితమై దుర్గంధం వెదజల్లడమే కాకుండా, దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. పేరుకుపోయిన వ్యర్థాలను, గుర్రపు డెక్కను పూర్తిస్థాయిలో తొలగించి, చెరువును ఆహ్లాదకరమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

శనివారం । తెలంగాణ
15 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

కాసు సీతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు



**కల్వకుర్తి ఆగస్టు 14 (నినాదం)** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కాసు సీతమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, అంబాజి, నాయకులు ఏంరెడ్డి రంగారెడ్డి, అజీజ్,వెంకటరెడ్డి, తిరుపతయ్య, శెట్టి రాజశేఖర్, శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా

## మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య



**కల్వకుర్తి ఆగస్టు 14 (నినాదం)** వెల్దండ మండల కేంద్రానికి చెందిన వాన రాసి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ, మృతుని కుటుంబ సభ్యులకు మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము నాగయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళగిరి సత్యం, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్,గోపాల్, బిట్టి సైదులు,వానరాశి రాములు, శివరాజ్, మహేష్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్



**కల్వకుర్తి ఆగస్టు 14 (నినాదం)** తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోనీ దేవుని పడకల్ గ్రామ పంచాయతీలోనీ జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ అనిత మల్లేష్,ఉప సర్పంచ్ వెంకటేష్ ,మరియు వార్డు సభ్యులు మంజుల ,స్వామి గౌడ్,లక్ష్మయ్య,రాములు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వర్షకాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఎల్లప్పుడూ ఆయనకు రుణపడి ఉంటామని రానున్న రోజుల్లో ఆయనకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను చైర్మన్ సుశీకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పంటల రక్షణకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలి



**గద్వాల బ్యూరో ఆగస్టు 14( నినాదం)** పంటల రక్షణకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఉ కోఆర్డినేటర్, డా. పి. అర్చన అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎర్రవల్లి , మానవపాడు మండలాల్లో వేముల,కొండపల్లి,మానవపాడు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. పత్తి,వరి,మిర్చి, బెండ,టమాటా,కంది పంటలను పరిశీలించి, పంటల పరిస్థితిని అంచనా వేసి రైతులకు పంటల వారీగా శాస్త్రీయ సూచనలు అందించారు. కొన్ని పత్తి పొలాల్లో మొక్కల పెరుగుదల మందగించడంతో,వెంటనే పంటను తొలగించకుండా నేల తేమను సక్రమంగా నిర్వహించాలని,నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. పూత,కాయ దశలో ఉన్న పత్తిలో పింక్ బాల్ వార్మ్,రసం పీల్చే పురుగులను పర్యవేక్షిస్తూ ఎకరాకు 5 ఫెరోమోన్ ట్రాప్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. మిర్చి పంటలో డ్రైనేజీ,గ్యాప్ ఫిల్లింగ్‌పై శ్రద్ధ వహిస్తూ త్రిప్స్ నియంత్రణకు ఎకరాకు 10--15 నీలం స్టిక్కీ ట్రాప్‌లు ఉపయోగించాలని సూచించారు. బెండ,టమాటా పంటల్లో తెల్లదోమ,జాసిడ్స్ తదితర పురుగుల పర్యవేక్షణకు పసుపు స్టిక్కీ ట్రాప్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వరి పంటలో 2--3 సెం.మీ. నీటిని నిర్వహిస్తూ, సకాలంలో కలుపు నివారణ మరియు సిఫారసు మేరకు నత్రజని ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. కంది పంటలో అంతర దుక్కి,మట్టి కప్పడం చేసి నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. రైతులు పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ సమతుల్య పోషక యాజమాన్యం, సమీకృత పురుగు--వ్యాధి యాజమాన్యం పాటించాలని,అధిక నత్రజని మరియు విచక్షణారహిత పురుగుమందుల వినియోగాన్ని నివారించాలని డా. పి. అర్చన సూచించారు. పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## మేరు కులస్థులకు కుట్టు మిషన్ల పంపిణీలో ప్రాధాన్యత పై హర్షం

### బీసీ సంఘం నగర ప్రధాన కార్యదర్శి కొట్టూర్ చంద్రకాంత్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14(నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నియోజక వర్గానికి వెయ్యి కుట్టు మిషన్ల పంపిణీలో మేరు కులస్తులకు సింహభాగం పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడం పై బీసీ సంఘం నగర ప్రధాన కార్యదర్శి, జిల్లా మేరు సంఘం ఉపాధ్యక్షులు కొట్టూర్ చంద్రకాంత్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలో బీసీ సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొట్టూర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గంలోని బీసీ మహిళలకు వెయ్యి కుట్టు మిషన్ల పంపిణీలో మేరు కులస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా మేరు సంఘం అనేక పర్యాయాలు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ను, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ని కలిసినట్లు తెలిపారు. అప్పటికే జారీ




అయిన జీవోను మీ న్యాయమైన కోరిక మేరు కులస్థుల జీవనదారమైన కుట్టు మిషన్ లు మీకు దక్కాలని ఏదో రకంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన దరిమిల మంత్రి పొన్నం ప్రభాకర్ మేరు కులస్థులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని గైడ్ లైన్స్ ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేశారు. గైడ్ లైన్స్ ఇవ్వడంలో కీలకంగా వ్యవహరించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మేరు కులస్థులు నేటి నుండి వచ్చేనెల సెప్టెంబర్ 15 వరకు తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల, ఆధాయ పత్రాలతో పాటు టైలర్ ట్రైనింగ్ సర్టిఫికెట్, ఫోటోతో టీజీవోబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్లయ్ చేసి అట్టి కాపీని ప్రింట్ తీసుకుని అప్లికేషన్ ప్రింట్ కాపీ తో పాటు పై సర్టిఫికెట్ ల జిరాక్స్ కాపీలను జత చేసి బీసీ వెల్ఫేర్ ఆఫీస్ లో అందించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్, మేరు సంఘ నాయకులు మంతెన దశరథ్, ఎన్ను పండరి, విప్లవ కుమారి, అరుణ్ చంద్, దీకొండ లక్ష్మణ్,మాకుల్లా శ్రీనివాస్, కాప్లయ్ రవి లు పాల్గొన్నారు.

## 80 ఏళ్ల రావిచెట్టును నరికేందుకు యత్నం.. గ్రామస్తుల అడ్డుకట్ట

**గద్వాల బ్యూరో ఆగస్టు (14 నినాదం)**
జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామంలో సుమారు 80 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన రావిచెట్టును నరికివేసేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, రావిచెట్టు చుట్టూ ఉన్న పురాతన రచ్చకట్టను ధ్వంసం చేసి స్థలాన్ని ఇద్దరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసుకున్నారని తెలిపారు. అనంతరం చెట్టును తొలగించేందుకు అనుమతులు మంజూరు చేయాలని అటవీ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించి, ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే అటవీ శాఖ అధికారులను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేయగా, అధికారులు ఆ దరఖాస్తును పరిశీలించి చెట్టును తొలగించేందుకు అనుమతుల ప్రక్రియను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఇటీవల మళ్లీ రావిచెట్టును నరికేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు



ఆరోపించారు. ఈ ప్రయత్నాన్ని గ్రామస్తులు అడ్డుకుని, చెట్టును కాపాడేందుకు ఐక్యంగా నిలిచారు. గ్రామస్తులు మాట్లాడుతూ, ఈ రావిచెట్టు గ్రామ చరిత్ర, సంస్కృతి, పర్యావరణానికి ప్రతీకగా నిలిచిందని, దాదాపు 80 ఏళ్లుగా గ్రామానికి నీడనిస్తూ అనేక తరాలకు ఉపయోగపడుతోందని తెలిపారు. ఇటువంటి విలువైన వృక్షాన్ని నరికివేస్తే పర్యావరణ సమతుల్యతకు, గ్రామ వారసత్వానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రావిచెట్టును ఎట్టి పరిస్థితుల్లోనూ నరికేందుకు అనుమతించబోమని గ్రామస్తులు స్పష్టం చేశారు. చెట్టును శాశ్వతంగా రక్షించడంతో పాటు, ధ్వంసమైన రచ్చకట్టను పునర్నిర్మించి, ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం, అటవీ శాఖ అధికారులను గ్రామస్తులు కోరారు.

## ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి...

– సేవ చేసే కార్యకర్తలకు ఉన్నంత పదవులు లభిస్తాయి..

– కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లాలి.. చైర్స్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రాంలాల్ నాయక్





**డోర్నకల్ /మరిపెడ (నినాదం)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో వార్డుల వారిగా కమిటీలను ఘనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు రామ్లాల్ నాయక్, వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డుల వారీగా,వార్డ్ ప్రజల సమక్షంలో అధ్యక్షులు, కమిటీ లను ఎన్నుకోవడం జరుగుతుంది. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో 10 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చిన్న నాయక్, 11 వార్డ్ అధ్యక్షులు బాసిపంగు సైదుల్, 13 వార్డ్ వెర్మా రెడ్డి వేంకట్ రెడ్డి, 15 వార్డ్ లునవత్ రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ కొత్తగా వార్డులో ఎన్నుకోబడిన వారు ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అందరికీ పదవులు లభిస్తాయని,ఎవరు అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటామన్నారు. ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ సహాయ సహకారాలతో కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మెరుగు రాము,సురేష్,జియో రమేష్,తిరుపతి,కోఆప్షన్ సభ్యులు షేక్ అజీజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి అంబరీష, షేక్ తాజోద్దీన్, కుడితి నరసింహ రెడ్డి,ముదిరెడ్డి బుచ్చి రెడ్డి, మహ్మద్ అప్సర్,అలువాల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి బిక్షపతి,దేవరశెట్టి క్ష్మినారాయణ,పడిదం రాధిక,చెన్నూరు మహేష్,గుండగానివెంకన్న, రవికాంత్,లక్ష్మారెడ్డి,అనంతగిరి శ్రీను,గంధసిరి రాములు,సయ్యద్ సర్వర్,బంక ప్రమోద్,మధు,పొన్నం వినయ్,నిర్మల్ రాజ్,ఇద్దయ్య, రామస్వామి,వాల్యా నాయక్,షేక్ సలీం,లెజెండ్పరశురామ్,రంజిత్, వీరభద్రం,గుండగాని ఉపేందర్,శ్రీను,పర్వీన్,బోడ రమేష్,కృష్ణమూర్తి,వెంకన్న,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ఎరువుల డీలర్లపై కఠిన చర్యలు

### – డీలర్లు నిబంధనలు తప్పక పాటించాలి: ఏవో శ్రీజ

మల్హర్, ఆగస్టు 14 (నినాదం): విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అధిక ధరలకు విక్రయించినా, నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేపట్టినా డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బి. శ్రీజ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. బోనస్ వర్తించేందుకు రైతులు కొనుగోలు చేసిన వరి విత్తన రకాల వివరాలను సేకరించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుంచి (ప్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్స్) కేంద్ర ఎరువుల బుకింగ్ విధానం అందుబాటులోకి రానుందని తెలిపారు. ఇకపై అన్ని రకాల ఎరువుల విక్రయాలు ఆ యాప్ ద్వారానే జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీలర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. దుకాణంలో లైసెన్స్‌ను అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని, స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలను వ్యవసాయ అధికారితో ధ్రువీకరించుకోవాలని తెలిపారు. లైసెన్స్‌లో పేర్కొన్న గోదాంలోనే ఎరువులు, విత్తనాలను నిల్వ చేయాలని, ఎరువులు, విత్తనాలను లూజ్‌గా విక్రయించకుండా ప్యాకెట్ రూపంలోనే విక్రయించాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. రైతులకు ఈ–పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని, విత్తనాలు, ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ప్రతి విక్రయానికి రైతులకు తప్పనిసరిగా రసీదు అందించాలని తెలిపారు. రైతుల ఆధార్ ఆధారిత



వేలిముద్రతో ఈ–పోస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలని, రైతులకు అవసరమైన ఎరువులను ముందుగానే తగినంతగా నిల్వ ఉంచుకోవాలని డీలర్లకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. అనూషతో పాటు మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

అమరచింత రాజ హాస్టల్‌లో

## "డ్రైడే ఫ్రైడే" కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పరిశుభ్రతా కార్యక్రమం

**అమరచింత, ఆగస్టు 14, (నినాదం):** జిల్లా కలెక్టర్ ఉ మెజిస్ట్రేట్ ఆదేశానుసారం శుక్రవారం అమరచింతమున్సిపాలిటీలోని కొత్త తండా హాస్టల్‌లో అధికారులు"డ్రైడే ఫ్రైడే"కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ జింక సువర్ణ రవియాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యాలయ సిబ్బంది, ఆర్ పి లు,పారిశుద్ధ్య కార్మికులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొని హాస్టల్‌ఆవరణలో పరిశుభ్రతా పనులు చేపట్టారు. దోమల నివారణ, నీటి నిల్వలు లేకుండాచూడడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిలుకూరు గ్రామంలో హెల్త్ క్యాంప్.

**మధిర ఆగస్టు 14 (నినాదం):**
తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశంతో గ్రేస్ ఫౌండేషన్ కాకినాడ వారి సహకారంతో శుక్రవారం రోజు చిలుకూరు గ్రామంలో క్యాన్సర్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. క్యాంప్ ముఖ్య ఉద్దేశం క్యాన్సర్ టెస్టులు అయినప్పటికి షుగర్, బిపి ల టెస్టులు కూడా చేసి వారికి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ కుక్కమల్ల సునీల్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంప్ కు గ్రామ ప్రజలు అత్యధికంగా హాజరై పాల్గొని టెస్టులు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిడమానూరు వంశీకృష్ణ, రావిరాల సత్యనారాయణ, గ్రేస్ ఫౌండేషన్ డాక్టర్లు, సిబ్బంది, ఏఎన్ఎం నాగమణి, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, పంచాయతీ సెక్రెటరీ కొండలరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





మహమ్మాదాపూర్‌లో ఇంటి చోరీ కేసు

## ఛేదింపు.. నిందితుడి అరెస్ట్



**హుస్నాబాద్ ఆగస్టు 14 ( నినాదం):** మహమ్మాదాపూర్ గ్రామంలో జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సున్నం రవీందర్ రెడ్డి ఇంటి పైకప్పు సిమెంట్ రేకులను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దుండగుడు, బీరువాను పగలగొట్టి అందులో ఉన్న రూ. 40 వేల నగదును దొంగిలించాడు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఆధారాలను సేకరించి చోరీకి పాల్పడిన నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి చోరీకి సంబంధించిన నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసు సిబ్బందిని సీఐ కే. శ్రీధర్ అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## చదువుల తల్లికి చిరు చేయూత

### పూణే ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన హాసినికి రూ.10 వేల ఆర్థిక సాయం



**భీమదేవరపల్లి ఆగస్టు 14 (నినాదం):** ప్రతిభకు పేదరికం అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పూణే ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన బొల్లంపల్లి హాసిని ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఆర్థిక సాయం అందించారు. హాసిని ఆర్థిక ఇబ్బందులతో సాయం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ కుమారస్వామి తన వంతుగా రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హాసిని విద్యాభ్యాసానికి అండగా నిలుస్తానని, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఐలయ్య పాల్గొన్నారు.

## ట17 నుండి ప్రతి సోమవారం ప్రజావాణి

### –జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలుతీర్చడానికి, పారదర్శకత, వాబుదారీతనం, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆగస్టు17 నుండి ప్రతి సోమవారం జిల్లా స్థాయిలోనే కాకుండా, ఆర్డీఓకార్యాలయం, మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ప్రతి మండలంలో మండల అభివృద్ధి అధికారి నోడల్అధికారిగా వ్యవహరిస్తారని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారంఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి తహసిల్దార్ తో సహా అన్ని శాఖల మండల స్థాయిఅధికారులు హాజరవుతారని, అందువల్ల ప్రజల సమస్యలు మండల ప్రజావాణిలోనేపరిష్కారం అవుతాయన్నారు. మండల ప్రజావాణి కార్యక్రమానికి అవసరమైన పోర్టల్,సిబ్బందికి శిక్షణ కార్యక్రమం పూర్తి అయ్యాయని, కనీస సౌకర్యాలుప్రజావాణిలో ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఫిర్యాదులను మండలప్రజావాణిలో ఇచ్చి పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు

## బీడీ కార్మికులకు "చేయుత పెన్షన్" అమలు చేయాలని డిమాండ్

### ప్రజాభవన్‌లో టి యు సి ఐ నాయకుల వినతి




అమరచింత, ఆగస్టు 14, (నినాదం):
తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ – టి యు సి ఐ రాష్ట్ర నాయకత్వం శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రజావాణి ఇంచార్జ్ చిన్నారెడ్డి, ప్రజాభవన్ నోడల్ ఆఫీసర్ ప్రకాష్ రావు, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీని కలిసి వినతిపత్రం అందజేశారు. బీడి కార్మికులకు పెన్షన్లు రాక గత 8–9 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూనియన్ నాయకులు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో కొంతమందికి జీవన భృతి పెన్షన్ ఇచ్చినా, పిఎఫ్ కటాఫ్ తేదీ కారణంగా చాలామందికి పెన్షన్లు అందలేదని, ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా నిలిపివేయడంతో కార్మికులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నా అందరికీ చేయుత పెన్షన్లు ఇస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. ఇటీవల కొన్ని రకాల పెన్షన్లకు మాత్రమే దరఖాస్తుకు అవకాశం ఇచ్చారని, అందులో బీడీ కార్మికుల పెన్షన్‌కు అవకాశం లేదని అధికారులు చెబుతున్నారని తెలిపారు. కాబట్టి వెంటనే బీడీ కార్మికులకు కూడా "చేయుత పెన్షన్" పథకంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు వి .కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.. నరేందర్, రాష్ట్ర నాయకులు జేఏన్. దేవదానం, కె. రాజన్న, ఎం. వెంకట్, రాజేశ్వర్, బక్కన్న, పి.. అరుణ్ కుమార్, కోళ్ల వెంకటన్న, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు సి. రాజు తదితరులు పాల్గొన్నారు.

శనివారం। తెలంగాణ
15 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## ఘనంగా హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమము



**కోడేరు ఆగస్టు 14 (నినాదం).** కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం నాడు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ కోఆర్డినేటర్ కోటా నాయక్ ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు మాట్లాడారు ప్రతి ఒక్కవిద్యార్థి నీ విద్యార్థులు దేశభక్తి భావం కలిగి ఉండాలని మన దేశంపై ఎల్లప్పుడూ ప్రేమ అనురాగాలు ఉండాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు సమాజంలో జాతీయ జెండా ఆవశ్యకత గురించి తెలియజేయాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగు కార్యక్రమంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు విద్యార్థిని విద్యార్థులు జాతీయ జెండా ను ఇంటిపై ఎగరవేయాలని ఆయన సూచించారు జెండా ఆవశ్యకతను ఇతరులకు తెలియజేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం 'ప్రజావాణి'

### ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహణ

### హాజరుకావాలని అధికారులకు ఎంపీడీవో కథలప్ప ఆదేశం



**బిజినపల్లి ఆగస్టు 14 నినాదం :** బిజినపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1వరకు 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో (మండల పరిషత్ అభివృద్ధి అధికారి) జి. కతలప్ప తెలిపారు. మేరకు బుధవారం ఆయన సర్క్యులర్ విడుదల చేశారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, వినతులను స్వీకరించి, సమస్యలను పరిష్కరించేందుకుగాను ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.

**అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలి**

ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయిలోని శాఖల అధికారులు అందరూ సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వ్యవసాయ, ఉద్యానవన, పశువైద్య, విద్యా, వైద్య–ఆరోగ్య, మత్స్య, స్త్రీ శిశు సంక్షేమ , మిషన్ భగీరథ, విద్యుత్, నీటిపారుదల, రోడ్లు భవనాలు, గృహ నిర్మాణం, సెర్ప్ , బీసీ సంక్షేమ మరియు అటవీ శాఖల అధికారులు విధిగా అందుబాటులో ఉండాలని ఎంపీడీవో కథలప్ప సూచించారు.

?ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకుని, తమ సమస్యలపై వినతులు సమర్పించవచ్చని ఎంపీడీవో కథలప్ప పేర్కొన్నారు.

### 100 మీటర్ల జాతీయ జెండాతో

## ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర



బోధన్ ప్రతినిధి, ఆగస్టు 14:(నినాదం ): ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బోధన్ పట్టణంలో బిజెపి బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేశ ఐక్యతను చాటేందుకు 100 మీటర్ల భారీ జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి బోధన్ నియోజవర్గ ఇంచార్జి వడ్డి మోహన్ రెడ్డి మాట్లడుతూ ఎందరో స్వాతంత్ర త్యాగధనుల పోరాట ఫలితమే నేడు నేటితరం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నారని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ యువత,ప్రజలు వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15 న ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, సీనియర్ నాయకులు బాలరాజు, రంగారావు ,ధర్మపురి, గుంత గంగాధర్, రాజులదేవి పవన్ కుమార్, హన్మండ్లు చారి,మీర్జాపూర్ అరవింద్, శివరాజ్, ఏనుగంటి గౌతమ్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుల చేతుల మీదుగా పంపిణీ

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 14 (నినాదం) :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్న నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సంగారెడ్డి జిల్లాలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమానికి అనుసంధానంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షుల చేతుల మీదుగా లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా డిజిటల్ విధానాన్ని మరింత పటిష్టం చేయడంలో భాగంగా ఈ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

కార్యక్రమానికి జిల్లాకు చెందిన ఎం.పీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, రేషన్ కార్డు లు కలిగిన లబ్ధిదారులు, వివిధ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది, డిజిటల్ రేషన్ కార్డుల లబ్ధిదారులు హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ తెలిపారు.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ సదుపాయా లను పారదర్శకంగా, సులభతరంగా అందించడం తో పాటు, లబ్ధిదారుల వివరాలను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి హాజరయ్యే లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరానికి చేరుకోవాలని సూచించారు.

# అక్రమ రవాణాలో ఎవరి పర్సంటేజీలు వారికేనా..

### మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రంలోనే ఇలా అయితే ఎలా!



హుస్నాబాద్ ఆగస్టు 14 (నినాదం); హుస్నాబాద్‌లో పీడీఎస్ బియ్యం విచ్చలవిడిగా అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న రేషన్ బియ్యాన్ని భారీ మొత్తంలో సేకరించి హుస్నాబాద్ మీదుగా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పేదలకు అందాల్సిన పీడీఎస్ బియ్యం అక్రమంగా కొనుగోలు, నిల్వ, రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ రవాణా జరుగుతున్న మార్గాల్లో తనిఖీలు ఎక్కడ..? బియ్యం తరలిస్తున్న వాహనాలపై చర్యలు ఎక్కడ..? ఇంత పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతోందనే ఆరోపణలు వస్తున్నా అధికారులు మౌనం పాటించడం వెనుక అసలు కారణమేంటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అసలు ఈ అక్రమ దందా వెనుక ఎవరున్నారు..? అధికారుల మౌనం ఎందుకు..? అక్రమ రవాణాలో ఎవరి పర్సంటేజీలు వారికేనా..? ఇప్పటికైనా అధికారులు స్పందించి పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోళ్లు, నిల్వలు, రవాణాపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**మంత్రి సొంత నియోజకవర్గంలోనే అక్రమ రవాణా ఆరోపణలు..!**

మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోనే పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందనే ఆరోపణలు రావడం మరింత చర్చనీయాంశంగా మారింది. మంత్రి సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



## ఎస్ఐఆర్ తదుపరి ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 14 (నినాదం) :** అర్హులైన ప్రతి ఓటరుకు ఓటరు జాబితాలో చోటు కల్పించడమే లక్ష్యంగా ఎస్ఐఆర్ తదుపరి ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్ ఆదేశిం చారు. శుక్రవారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్‌తో కలిసి మండల స్థాయి బీఎల్ఓ ట్రైనర్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిం చనున్న నేపథ్యంలో అనంతరం బీఎల్ఓలు చేపట్టాల్సిన విధులపై జిల్లాలోని 18 మంది మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. నోటీసుల జారీ, పత్రాల స్వీకరణ, ధ్రువీకరణ, ఆన్‌లైన్ అప్‌లోడ్, ఛాయాచిత్రాల నమోదు, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, వివరాల సవరణ, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 84 శాతం మ్యాపింగ్ పూర్తయిందని, తల్లిదండ్రుల పేర్లు, వయస్సు తదితర తొమ్మిది రకాల సమస్యలతో సుమారు 1.02 లక్షల మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి కేసును క్షేత్రస్థాయిలో ఆధారాలతో పరిశీలించాలని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా తొలగిపోకుండా, అనర్హుల నమోదుకు అవకాశం లేకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్యూమ రేషన్ పత్రాలు సమర్పించిన ప్రతి వ్యక్తి పేరు ముసాయిదా జాబితాలో ఉండేలా చూడాలని, మ్యాపింగ్ చేయని వారు, ఎన్యూమరేషన్ పత్రంలోని కొంత భాగమే పూర్తి చేసిన వారు కూడా ముసాయిదా జాబితాలో ఉంటారని తెలిపారు. అనం తరం అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని, ప్రభుత్వం సూచించిన 12 రకాల పత్రాల్లో అర్హత కలిగిన ఏదైనా ఒక పత్రాన్ని అందుబాటులో ఉంచుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మ్యాపింగ్ కాని ఓటర్లకు ఎన్నికల నమోదు అధికారి లేదా సహాయ ఎన్నికల నమోదు అధికారి ద్వారా నోటీసులు జారీ చేసి, అవి ఓటరుకు లేదా కుటుంబ సభ్యులకు అందినట్లు ఆధారాలు భద్రపరచాలన్నారు. నోటీసు ఎవరికి జారీ చేశారు, ఎవరికి అందించారు, ఓటరుతో వారి సంబంధం ఏమిటి, ఏమైనా పత్రాలు సమర్పించారా అనే వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. సమర్పించిన పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి, ప్రతి కేసుకు డిజిటల్ రికార్డు నిర్వహించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం--6, పేరు తొలగింపునకు ఫారం-7, పేరు, చిరునామా, ఛాయాచిత్రం తదితర సవరణలకు ఫారం--8 విని యోగించాలని తెలిపారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండే అర్హులైన యువత ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవచ్చని, ఎస్ఐఆర్‌లో అవసరమైన ప్రకటన పత్రాలు, ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం సమర్పించాలని వివరించారు. విచారణకు హాజరైన వారి ఛాయా చిత్రాలు, హాజరు పట్టిక, సేకరించిన పత్రాలు, ఆధారాలను భద్రపరచాలని, డేటా ఎంట్రీలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్లు తమ మండలాలకు వెళ్లి బీఎల్ఓలకు బీఎల్ఓ యాప్ తదుపరి కార్యాచరణపై ప్రాయోగిక శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఆర్డీఓల ఆధ్వర్యంలో పత్రాల నమోదు, అప్‌లోడ్, నోటీసులు, ఛాయాచిత్రాలు, విచారణ వివరాల నమోదుపై శిక్షణ నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, సాంకేతిక సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల, రెవెన్యూ అధికారులు, మండల స్థాయి బీఎల్ఓ ట్రైనర్లు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## అమరచింతలో అనవసం స్పీడ్ బ్రేక్‌ల తొలగింపు కోసం వినతి

### మున్సిపల్ కమిషనర్‌కు డివైఎఫ్ ఐ వినతి



**అమరచింత, ఆగస్టు 14, (నినాదం):** అమరచింత పట్టణంలోని వివిధ వార్డుల్లో అనవసరంగా వేసిన స్పీడ్ బ్రేక్‌లను తొలగించాలని డిమాండ్ చేస్తూ డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు మున్సిపల్‌కమిషనర్ నూరల్ నజీబ్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు టీ. రాఘవేంద్ర మాట్లాడుతూ, పట్టణంలోని చాలా వార్డుల్లో అవసరం లేకుండానే స్పీడ్ బ్రేక్‌లు వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వృద్ధులు, రోగులు, బాలింతలు, చిన్న పిల్లలనుఆస్పత్రికి లేదా బస్టాండ్‌కు తీసుకెళ్లే సమయంలో ఇంటి నుండి బస్టాండ్‌కువచ్చేలోపు 7 నుండి 8 స్పీడ్ బ్రేక్‌లు దాటాల్సి వస్తుందని తెలిపారు. దీనివల్ల ఉన్న రోగాలతో పాటు శరీర నొప్పులు కూడా వస్తున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి అనవసరమైన స్పీడ్ బ్రేక్‌లను గుర్తించి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షారుఖ్,తబ్రైస్ షారుఖ్, రాజీక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర శ్రీ పురస్కారానికి కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ ఎంపిక



**హుజుర్నగర్ (మఠంపల్లి)ఆగస్టు 14 (నినాదం ):** విశ్వ సాహితీ కళా వేదిక తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మఠంపల్లి మండలానికి చెందిన కవి, గాయకుడు కర్ల శ్రీనివాస్‌కు ప్రతిష్ఠాత్మక అక్షర శ్రీ పురస్కారం ప్రకటించారు. విశ్వ సాహితీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు కొల్లి రమావతి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. అక్షరమే ఆయుధంగా, సాహిత్యమే సాధనగా తెలుగు భాషా సాహిత్యానికి చేస్తున్న సేవలను గుర్తిస్తూ కర్ల శ్రీనివాస్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తెలుగు భాష గొప్పతనాన్ని, మన సంస్కృతి వైభవాన్ని తన రచనలు, గేయాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. ఈ నెల 16వ తేదీన తాడేపల్లిగూడెంలోని గమిని ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న విశ్వ సాహితీ కళా వేదిక తొలి వార్షికోత్సవ మహోత్సవంలో కర్ల శ్రీనివాస్‌కు అక్షర శ్రీ పురస్కారాన్ని అందజేయనున్నారు. పురస్కారానికి ఎంపికైన సందర్భంగా కర్ల శ్రీనివాస్‌కు బంధుమిత్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు. సాహిత్య రంగంలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరలు తగ్గించాలి

### సెప్టెంబర్ 1న చలో ఢిల్లీకి వేలాదిగా తరలిరండి: సీపీఐ



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 14 (నినాదం)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార పాదయాత్ర గద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం వైఎస్సార్ సర్కిల్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలతో పాటు రైతులకు అవసరమైన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని, రైతులకు ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. "అవినీతి, అణిచివేత, విద్వేషకేంద్రంగా మారిన బీజేపీ పాలన పోవాలి" అని ఆయన అన్నారు. మతతత్వ విధానాలు, విద్వేష రాజకీయాలను విడనాడి దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, కార్మికులు, రైతులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని బి. ఆంజనేయులు స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ

కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 1న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి కార్మికులు, రైతులు, యువత, మహిళలు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి. రంగన్న పిలుపునిచ్చారు. ధరల పెరుగుదలను అరికట్టే వరకు, రైతులు--కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపే వరకు సీపీఐ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న, జిల్లా అధ్యక్షుడు భరత్, సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు నాగార్జున, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, అమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు ఆంజనేయులు, మండల అధ్యక్షుడు మస్తాన్, వెంకట రాములు, లారీ హమాలి యూనియన్ నాయకులు నారాయణ, బైక్ రిక్షా సంఘం అధ్యక్షుడు ధర్మన్న, కార్యదర్శి తిమ్మప్ప, ఆటో యూనియన్ నాయకులు మద్దిలేటి, రఫీ, హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పరుష తదితరులు పాల్గొన్నారు. సుమారు వంద మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ముప్పన్నెల జెండాకు నడిగూడెం కోటే వేదిక!

### పింగళి వెంకయ్యకు వేదికైన రాజావారి కోట.. చరిత్రకు సజీవ సాక్ష్యం

## గాంధీజీ సూచనతో తెలుపు రంగు చేరిక.. రాట్నం స్థానంలో అశోక ధర్మచక్రం

### కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్ష



కోదాడ,నినాదం ప్రతినిధి: దేశ ప్రజలంతా సగర్వంగా ఎగురవేసే మువ్వన్నెల జాతీయ పతాక రూపకల్పనలో సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం రాజావారి కోటకు ప్రత్యేక చారిత్రక అనుబంధం ఉంది. నాటి మునగాల పరగణాను నడిగూడెం కేంద్రంగా పాలించిన జమీందారు నాయిని వెంకటరంగారావు వద్ద పింగళి వెంకయ్య వ్యవసాయ అధికారిగా పనిచేసిన సమయంలో జాతీయ జెండా రూపకల్పనకు శ్రీకారం చుట్టినట్లు చారిత్రక ఆధారాలు, పరిశోధకుల వివరాలు పేర్కొంటున్నాయి. దీంతో నడిగూడెం పేరు జాతీయ పతాక చరిత్రతో ముడిపడింది...

**వ్యవసాయ అధికారి నుంచి జెండా రూపకర్తగా..**

పింగళి వెంకయ్యకు నాయిని వెంకటరంగారావుతో పరిచయం ఏర్పడటంతో ఆయన నడిగూడెం రాజావారి కోటకు వచ్చారు. వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తూనే దేశానికి ప్రత్యేకమైన జాతీయ పతాకం ఉండాలనే ఆలోచనతో వివిధ నమూనాలను రూపొందించారు. జాతీయ జెండా రూపకల్పనపై ఆయన చేసిన ప్రయోగాలకు నడిగూడెం కోట వేదికగా నిలిచింది.

**లక్నో నుంచి బెజవాడ వరకు..**

1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య రూపొందించిన జెండాను ప్రదర్శించారు. అనంతరం 1921లో నాటి బెజవాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సమావేశంలో ఆయన రూపొందించిన జెండా చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ వెంకయ్యను పిలిపించి జెండాలో కాషాయం, ఆకుపచ్చ రంగులతో పాటు సత్యం, అహింసకు ప్రతీకగా తెలుపు రంగును చేర్చాలని సూచించారు.



Pingali Venkayya with Mahatma Gandhi



**గాంధీజీ సూచనతో తుది రూపం**

గాంధీజీ సూచన మేరకు 1921 మార్చి 31న పింగళి వెంకయ్య జెండాకు తుదిరూపునిచ్చారు. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో పాటు మధ్యలో రాట్నాన్ని ఏర్పాటు చేశారు. ఈ రూపకల్పనకు 2021 మార్చి 31తో వందేళ్లు పూర్తయ్యాయి. జాతీయ పతాక రూపకల్పనలో పింగళి వెంకయ్య చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

**రాట్నం స్థానంలో అశోక ధర్మచక్రం**

స్వాతంత్ర్యం అనంతరం 1947 జూలై 22న రాజ్యాంగ సభ జాతీయ పతాకంపై తీర్మానం చేసింది. నాటి జెండాలోని రాట్నం స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని ఏర్పాటు చేశారు. రంగుల కూర్పు దాదాపు అలాగే కొనసాగడంతో నేటి జాతీయ పతాకానికి పింగళి వెంకయ్య రూపకల్పనతో ఉన్న చారిత్రక సంబంధం మరింత స్పష్టమైంది.

**చరిత్రను కాపాడుతున్న రాజావారి కోట**

ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరిన నడిగూడెం రాజావారి కోటను చరిత్ర పరిశోధకుడు జితేంద్రబాబు మరమ్మతులు చేయించి అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ఆయన ఆధ్వర్యంలో డక్కన్ ఆర్కియాలజీ అండ్ కల్చరల్ రీసెర్చ్ సెంటర్ కొనసాగుతోంది. ఈ కేంద్రంలో సుమారు రెండున్నర లక్షలకు పైగా పుస్తకాలు, లక్ష తాళపత్ర గ్రంథాలను భద్రపరిచినట్లు నిర్వాహకులు చెబుతున్నారు.



**పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి**

జాతీయ పతాక రూపకల్పనతో ముడిపడిన నడిగూడెం రాజావారి కోటకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. కోట చారిత్రక నేపథ్యాన్ని ప్రచారం చేయడంతో పాటు పింగళి వెంకయ్య జ్ఞాపకార్థం ప్రత్యేక ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చారిత్రక కోట, పరిశోధనా కేంద్రం, భారీ జాతీయ పతాకాన్ని కలిపి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే నడిగూడెం చరిత్ర దేశ ప్రజలకు మరింత చేరువవుతుందని అభిప్రాయపడుతున్నారు

